ఆకాశవాణి హైదరాబాద్ కేంద్రం

ప్రాంతీయ వార్త విభాగం

జాతీయ వార్తలు

తేదీ.22.08.2025 సమయం 0705 గంటలు

ముఖ్యాంశాలు

1. మనదేశ రక్షణ వ్యూహంలో ఆపరేషన్ సిందూర్ నూతన రేఖను రచించిందని ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ అన్నారు.

2. వినూత్న ఆవిష్కరణలు, సాంకేతిక పరిజ్ఞాన అభివృద్ధిని ప్రోత్సహించడం ద్వారా మన దేశం అతిపెద్ద రక్షణ వ్యవస్థను నిర్మిస్తుందని రక్షణ శాఖ మంత్రి రాజ్ నాథ్ సింగ్ అన్నారు.

3. శ్రీలంకలో మాజీ అధ్యక్షుడు రణిల్ విక్రమ్ సింఘేను సీఐడీ పోలీసులు అరెస్ట్ చేశారు.

4. దేశంలో ఈ రోజు బీహార్, తూర్పు రాజస్థాన్, పశ్చిమ బెంగాల్, గంగా మైదానం, గుజరాత్, ఝార్ఖండ్ ఈశాన్య ప్రాంతంలో భారీ నుంచి అతి భారీ వర్షాలు కురుస్తాయని భారత వాతావరణశాఖ సూచించింది.

PM-BIHAR

మనదేశ రక్షణ వ్యూహంలో ఆపరేషన్ సిందూర్ నూతన రేఖను రచించిందని ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ అన్నారు. మన దేశంలోకి ఉగ్రవాదులను పంపించి దాడులు చేయడానికి ప్రయత్నిస్తే.. వారు తప్పించుకునే సమస్యే లేదని అన్నారు. ఉగ్రవాదులు భూగర్భంలో దాగి ఉన్నా వెతికి పట్టుకుంటామన్నారు. భారత క్షిపణులు వారిని భూస్థాపితం చేస్తాయని చెప్పారు. బీహార్ లోని గయాలో ఈరోజు ఆయన 12వేల కోట్ల రూపాయల విలువైన బహుళార్ధ ప్రాజెక్టులకు శంకుస్థాపన ప్రారంభోత్సవాలు చేసి మాట్లాడుతూ.. మన దేశంలో చొరబాట్లు పెరగడం ఆందోళనకరమని అన్నారు. బీహార్ సరిహద్దు జిల్లాల్లో త్వరగా విభిన్న మతాల జనాభా పెరుగుతున్నారని అంటూ ప్రధాన మంత్రి మన దేశ ప్రజల భవిష్యత్తును చొరబాటు దారులు నిర్ధారించే పరిస్థితిని ఎంతమాత్రం ఉపేక్షించకూడదని కృతనిశ్చయంతో ఉన్నామని అన్నారు. కాగా, ఈరోజు గయాలో ప్రారంభోత్సవాలు, శంకుస్థాపనలు చేసిన ప్రాజెక్టులలో విద్యుత్ చ్ఛక్తి, రోడ్డు, ఆరోగ్యం, పట్టణాభివృద్ధి, నీటి సరఫరా, రంగాలకు చెందినవి ఉన్నాయి.

NSD

PM KOLKATH

కోల్ కతాలో 5, 200 కోట్ల రూపాయల విలువైన అభివృద్ధి ప్రాజెక్టులకు ప్రధానమంత్రి నరేంద్రమోదీ శంకుస్థాపనలు, ప్రారంభోత్సవాలు చేశారు. ఈ సందర్భంగా మా ప్రతినిధి అందిస్తున్న మరిన్ని వివరాలు..

BYTE

NSD

RAJNATHSINGH:

వినూత్న ఆవిష్కరణ, సాంకేతిక పరిజ్ఞాన అభివృద్ధిని ప్రోత్సహించడం ద్వారా దేశీయ కంపెనీలకు సుస్థిరమైన వృద్ధి వాతావరణాన్ని సృష్టించడం ద్వారా మన దేశం అతిపెద్ద రక్షణ వ్యవస్థను నిర్మిస్తుందని రక్షణ శాఖ మంత్రి రాజ్ నాథ్ సింగ్ అన్నారు. 5వ తరం పోరాట విమానాల నిర్మాణం, విమాన ఇంధనల్ల తయారీ దిశగా మన దేశం వెళ్తోందని తెలిపారు. ఈరోజు కొత్త ఢిల్లీలో ఒక కార్యక్రమంలో రాజ్ నాథ్ సింగ్ మాట్లాడుతూ.. 66వేల కోట్ల రూపాయల వ్యయంతో హిందుస్తాన్ ఎరోనాటిక్స్ సంస్థ హాల్ 97 తేజాస్ పోరాట విమానాలను తయారు చేయడానికి ప్రభుత్వం ఒక కొత్త ఆర్డర్ ను ఆమోదించిందని వివరించారు.

BYTE

ఇంతకముందు కూడా 48 కోట్ల రూపాయల వ్యయంతో 83 విమానాలను తయారు చేయడానికి హాల్ కు ఒక ఆర్డర్ ఇవ్వడం జరిగిందన్నారు.

మనదేశంలోని వివిధ రక్షణ తయారీ వ్యవస్థలో పెట్టుబడి పెట్టడానికి ముందుకు రావల్సిందిగా విదేశీ కంపెనీలను ఆయన ఆహ్వానించారు.

NSD

RAILWAY FLYASH

రైల్వే మంత్రిత్వ శాఖ ఎన్ టీపీసీ సహకారంతో ఉత్తరప్రదేశ్ లోని నోయిడాలో ఈ నెల 25వ తేదీన బూడిద ఉపయోగం రవాణాపై జాతీయ సమావేశం నిర్వహిస్తుంది. దేశంలో స్వచ్ఛమైన, పచ్చదనంతో కూడుకున్న వనరుల సమర్థ వృద్ధికి సుస్థిరమైన బూడిద నిర్వహణకు వ్యూహాలను రూపొందించడంపై ఈ సమావేశంలో దృష్టి సారిస్తారు. బూడిద ప్రధానంగా జలవిద్యుత్ ఉత్పత్తి నుంచి వెలువడుతుంది. ఈ బూడిదకు సురక్షితమైన సుస్థిరమైన తరలింపు నిర్వహణ అవసరం. కాగా, ఈ బూడిదను మౌలిక సదుపాయాలు, పారిశ్రామిక రంగాలలో విలువైన వనరుగా ఉపయోగించుకోవచ్చు. బూడిదను పెద్ద ఎత్తున రవాణా చేయడానికి ప్రభుత్వం నూతన పద్ధతులను, పరిష్కారాలను అభివృద్ధి చేయడంపై దృష్టి సారిస్తుందని మంత్రిత్వ శాఖ తెలిపింది. దీనిని సిమెంట్ తయారీ, రోడ్డు నిర్మాణం, గనుల పూడ్చివేత, ఇటుకల తయారీ తదితర రంగాలలో కూడా వాడుతారు.

NSD

IAF- EXERCISE:

అస్సాంలోని లక్కింపూర్ జిల్లా దులుంగ్  రిజర్వ్ ఫారెస్ట్  సమీపంలోని దులుంగ్ ముఖ్ ఫైరింగ్ రేంజ్ లో భారత సాయుధ దళాలు వచ్చే నెల 1 నుంచి డిసెంబర్ 31 వరకు పెద్ద ఎత్తువ విన్యాసాలు ప్రారంభిస్తాయి. ఈ విన్యాసాల్లో సహజమైన బాంబులు పేల్చడం, రాకెట్ లాంఛింగ్ లు ప్రయోగించడం గగన తలంలోని లక్ష్యాలపై కాల్పులు జరపడం మొదలైనవి ఉన్నాయి. ఈ విన్యాసాలు జరిగే కాలంలో పౌరులు ఆ ప్రాంతంలోకి కచ్చితంగా వెళ్లరాదని అటవీ శాఖ సమన్వయంతో.. లకీంపూర్ జిల్లా పాలనా యంత్రాంగం కఠిన ఉత్తర్వులు జారీ చేసింది.

NSD

SL- PREZ- ARREST:

శ్రీలంకలో మాజీ అధ్యక్షుడు రణిల్ విక్రమ్ సింఘేను సీఐడీ పోలీసులు అరెస్ట్ చేశారు. 2023లో లండన్ కు ఒక ప్రైవేటు పర్యటన కోసం ఆయన ప్రభుత్వ నిధులను దుర్వినియోగం చేశారనే ఆరోపణలపై సీఐడీ పోలీసులు విచారించారు. 76ఏళ్ల రణిల్ విక్రమ్ సింఘే తన భార్య ప్రొఫెసర్ మైత్రి విక్రమ సింఘే పీహెచ్ డీ గ్రాడ్యుయేషన్ కార్యక్రమానికి బ్రిటన్ వెళ్లడానికి ప్రభుత్వ నిధులను మళ్లించారని ఆరోపణ. ఈ పర్యటనకు 50 వేల అమెరికా డాలర్లు ఖర్చు చేయగా.. క్యూబా,

అమెరికాలకు అధికారిక కార్యక్రమాలకు వెళ్తున్నట్లు చూపుతూ.. ఆయన బ్రిటన్ వెళ్లారు. కానీ క్యూబా అమెరికాలలో ఎటువంటి ప్రభుత్వ కార్యక్రమాలు లేవు. కాగా, ఈ కేసుపై ఈ సంవత్సరం ప్రారంభంలో విచారణ ప్రారంభమైంది. ఆయన మాజీ కార్యదర్శి సమన్ ఎకనాయకి, ప్రైవేటు సెక్రటరీ సాంద్ర పెరియేరాలను ఈ కేసులో విచారించారు. ఈ ఉదయం విక్రమ్ సింఘేను అదుపులోకి తీసుకొని.. కొలంబో పోర్టు రిజిస్టర్ కోర్టులో హాజరుపరిచారు. శ్రీలంక చరిత్రలో ఒక దేశాధ్యక్షుడు అవినీతి ఆరోపణలపై మొదటిసారిగా అరెస్టయ్యారు.

NSD

PAKISTHAN PROTEST

పాకిస్తాన్ కరాచీలో 50 గంటల పాటు అంధకారం అలుముకున్నందుకు ప్రజలు నిరసన తెలిపారు. అమిరా బాద్, బుస్తాన్ సొసైటీ, యూనివర్సిటీ రోడ్డు, టిప్పు సుల్తాన్ రోడ్డులో మంగళవారం మధ్యాహ్నం నుంచి నిరంతరాయంగా విద్యుత్ సరఫరా ఆగిపోయింది. ప్రజలు విద్యుత్ సరఫరా కార్యాలయాల  ముందు ధర్నాలు నిర్వహించారు. రోడ్డు దిగ్బంధించారు. దీంతో రాకపోకలకు అంతరాయం కలిగింది. కాగా, అరేబియా సముద్రంలో అల్పపీడనం కారణంగా కరాచీలో ఎడతెరిపి లేకుండా వర్షాలు కురిశాయి. దీంతో 17 మంది చనిపోయారు.

NSD

AFGANISTHAN ACCIDENT

ఆఫ్ఘనిస్తాన్ ఉత్తర బాగ్ లాన్ ప్రావిన్సులో గత రాత్రి ఒక బస్సు ట్రక్కును ఢీ కొన్న ప్రమాదంలో 24 మంది గాయపడ్డారు. కాబుల్-మజార్ ఏ షరిఫ్ ప్రధాన రహదారిపై జరిగిన ఈ ప్రమాదంలో అనేక మంది తీవ్రంగా గాయపడ్డారు. వీరందరిని పూల్ ఏ కుమ్రి ఆస్పత్రిలో చేర్చారు. ఈ ప్రమాదం అక్కడ జరిగిన రెండవ పెద్ద ప్రమాదం కాగా, హెరాట్ లో జరిగిన ప్రమాదంలో 79 మంది చనిపోయిన విషయం తెలిసిందే.

NSD

వాతావరణం

దేశంలో ఈరోజు బీహార్, తూర్పు రాజస్థాన్, పశ్చిమ బెంగాలు, గంగా మైదానం, గుజరాజ్, ఝార్ఖండ్, ఈశాన్య ప్రాంతంలో భారీ నుంచి అతి భారీ వర్షాలు కురుస్తాయని భారత వాతావరణ శాఖ సూచించింది. వచ్చే 2,3 రోజులలో రాజధాని ఢిల్లీ ప్రాంతం, హర్యానా, ఛండిగడ్, జమ్ముకశ్మీర్, సిక్కిం, గోవా, మధ్యప్రదేశ్ లలో భారీ వర్షాలు కురవవచ్చు. కాగా, ఈ రోజు బీహార్, జమ్మూ కశ్మీర్, లద్ధాక్, బాలిస్తాన్, ఒడిశా, ఝార్ఖండ్, తెలంగాణ, సిక్కిం, పశ్చిమ బెంగాలలో ఉరుములు, మెరుపులతో కూడిన వర్షం కురవవచ్చని వాతావరణ శాఖ సూచించింది.

NSD

WEATHER:

రానున్న మూడు రోజులు రాష్ట్రంలో పలు జిల్లాల్లో తేలికపాటు నుంచి భారీ వర్షం కురిసే అవకాశం ఉంది. కొన్ని చోట్ల వర్షంతో పాటు 30 నుంచి 40 కిలోమీటర్ల వేగంతో గాలులు వీయవచ్చని వాతావరణ కేంద్రం తెలిపింది.

DESK

**GAURAV** **EP-I**
**22.08.2025**

**RAILWAY-FLY ASH**

Railways Ministry in collaboration with NTPC is set to organize a national conference on Fly Ash Utilisation and Transport on 25th of this month in Noida, Uttar Pradesh. The event will focus on strategies for sustainable fly ash management for cleaner, greener, and resource-efficient growth in the country. Fly ash is a major by-product of thermal

power generation that requires safe and sustainable handling, serving as a valuable resource for the infrastructure and industrial sectors. The ministry said that the government will focus on developing innovative solutions for large-scale transportation and utilization of fly ash in cement manufacturing, road construction, mine backfilling, bricks, and other building materials. It also highlighted that the country generated over 340 million tonnes of fly ash, of which more than 332 million tonnes was successfully utilized in 2024-25. The upcoming conference will bring together fly ash generators, users, transporters, and policymakers to share insights for sustainable fly ash utilization across the country.

**<><><> SAUMYA/BHUPENDRA/1755 HRS**

**GAURAV::RZ EP-I 22.08.2025**

**EVE. PM-KOLKATA**

Prime Minister Narendra Modi laid the foundation stone and inaugurated various development projects worth over 5200 crore rupees in Kolkata.

**V/C- KALYAN LAHA**

***Prime Minister Narendra Modi inaugurated and flagged off three Metro services namely Noapara-Jai Hind Bimanbandar in Yellow Line, Beleghata- Hemanta Mukhopadhyay in Orange Line and Sealdah-Esplanade in Green Line in Kolkata today. He also took a Metro ride from the Jessore Road Metro station to Jai Hind***

***Bimanbandar in the Noapara-Jai Hind Bimanbandar Yellow line section. The three new Metro routes will not only save travel time but also enhance connectivity.***

***The Prime Minister also inaugurated a subway at the Howrah Metro station. He laid the foundation stone of a 6 lane Elevated Kona Expressway of seven kilometers in National Highway twelve-12. It will enhance connectivity between Howrah, surrounding rural areas and Kolkata. Kalyan Laha Akashvani News Kolkata.***

**<><><><>**

**KALYAN LAHA/ KOLKATA/ MAIL/ 1745 HRS.**

**GAURAV EP-II**
**22-08-2025**

**PAKISTAN-PROTESTS**

Pakistan's Karachi residents staged protests after enduring a power outage lasting over 50 hours. Karachi's Neighborhoods including Amirabad, Bustan Society, University Road, and Tipu Sultan Road faced continuous electricity and water supply disruptions since Tuesday afternoon. According media reports, citizens held sit-ins outside K-Electric offices, blocking major roads,

causing severe traffic jams. Protesters demanded immediate restoration of power and warned of further demonstrations if the situation remained unresolved. Torrential rains, caused by an active weather system over the north Arabian Sea, have battered Karachi, resulting in at least 17 deaths due to drowning and accidents in the past two days.

**<><><>GK/IANS/1735 HRS**

**GAURAV EP-II 22-08-2025**

**AFGHANISTAN-ACCIDENT**

At least 24 people were injured when a passenger bus collided with a truck in Afghanistan's northern Baghlan province last night. The accident occurred on the Kabul–Mazar-i-Sharif highway, with several victims in critical condition. All injured were taken to a hospital in Pul-e-Khumri. This is the second major accident this week, following a deadly crash in Herat that killed 79 people. Road safety remains a critical issue in Afghanistan, where poor infrastructure and reckless driving contribute to frequent, often fatal accidents.

**<><><>GK/IANS/1728 HRS**

**GAURAV::RZ EP-I 22.08.2025**